

సాలూరా మండలం జాడిజమాల్‌పూర్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు



నీలా క్యాంప్‌లో బొట్టు పెట్టి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మహిళలు, నాయకులు

# కాంగ్రెస్ హామీలను నమ్మొద్దు

- ఎమ్మెల్యేగా షకీల్‌ను మరోసారి గెలిపించాలి
- బోధన్, ఎడపల్లి ప్రాంతాల్లో కర్ణాటక రైతుల ప్రచారం
- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కొనసాగిన ర్యాలీలు



బోధన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కర్ణాటక రైతులు

బోధన్/ శక్కర్‌నగర్/బోధన్ రూరల్/ఎడపల్లి/రెంజల్/ నవీపేట/నవంబర్ 28: కాంగ్రెస్ హామీలను నమ్మి మోసపోవద్దని కోరుతూ కర్ణాటక రైతులు బోధన్ పట్టణంతోపాటు ఎడపల్లి మండల కేంద్రంలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. కర్ణాటకలో ఎన్నికల సందర్భంగా పలు హామీలు ఇచ్చి, అధికారంలోకి రాగానే, ఉన్న పథకాలు నిర్వీర్యం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మోసపోయామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు పింఛన్ రూ.1200 ఉండగా ప్రస్తుతం రూ.800 అందిస్తున్నారని అన్నారు. 24గంటల ఉచిత కరెంటు ఇస్తామని చెప్పి 5గంటల కరెంటు మాత్రమే ఇస్తున్నారని అన్నారు. తమకు జరిగిన నష్టం ఇక్కడ జరగవద్దని చెప్పేందుకు తాము వచ్చామని రైతులు స్పష్టం చేశారు. ఈ ప్రాంత ప్రజలు మోసపోవద్దనే ఉద్దేశంతో ప్రచారం చేస్తున్నామన్నారు. పొరపాటున కూడా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయద్దని వారు అన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో సంజీవ్ కూమార్, నందు పటేల్, గోవింద్, జీవన్, బీఆర్ఎస్ ఎడపల్లి మండల అధ్యక్షుడు దేరడి శ్రీరాం పాల్గొన్నారు.

## సాలూర మండలంలో..

సాలూరా మండలంలోని జాడిజమాల్ పూర్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో బీఆర్ఎస్ సాలూర మండలం అధ్యక్షుడు గోగినేని నరేంద్రబాబు పాల్గొన్నారు. మండంలోని మారుమూల గ్రామం తగ్గెల్లి లో బీఆర్ఎస్ గ్రామ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. బీఆర్ఎస్ స్థానిక నాయకులు చంద్రకాంత్, అంబాదాస్, మన్నేవార్ రాజేశ్, దేవేందర్ పాల్గొన్నారు.

## ఊట్‌పల్లిలో ..

బోధన్ మండలం ఊట్‌పల్లి గ్రామంలో ఏఎంసీ డైరెక్టర్ వినోద్ నాయక్, మధుకర్, లింగ్యా, ప్రభాకర్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అన్ని వర్గాల సంక్షేమం కోరే బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు కోసం కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు.

## రెంజల్ మండలంలో..

రెంజల్ మండలంలోని నీలా, రెంజల్, కందకుర్తి తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే షకీల్ తరపున ప్రచారం నిర్వహించారు. నీలా గ్రామ పంచాయతీ పరిధిలో నీలా క్యాంప్ వాసులు బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపారు. ఇంటింటా తిరుగుతూ ఓటర్లకు బొట్టు పెట్టి ఎన్నికల ప్రచారాన్ని చేపట్టినట్లు సర్పంచ్ గౌరాజీ లలితా రాఘవేందర్ తెలిపారు. రెంజల్, కందకుర్తి, సర్పంచులు రమేశ్‌కుమార్, ఖలీంబేగ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. నీలా విండో చైర్మన్ ఇమ్రాన్‌బేగ్, రెంజల్ మాజీ విండో చైర్మన్ ప్రశాంత్, మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడు ఎండీ గఫార్, కోనేరు రామారావు, సింహారాయులు, ఆంజనేయులు, రమాదేవి, రాణి, అరుణ, మరియాదాస్, సుల్తాన్, ఎండి.రఫిక్, మోసిన్‌బేగ్, గౌసొద్దీన్, రాఘవాచారి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నవీపేటలో యువకుల బైక్ ర్యాలీ

నవీపేట, నవంబర్ 28: మండల కేంద్రంలో బీఆర్ఎస్ అభ్యర్థి షకీల్‌కు మద్దతుగా యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తెడ్డు పోశెట్టి ఆధ్వర్యంలో 100 మంది యువకులు ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యేగా షకీల్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని నినాదాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో పార్టీ సీనియర్ నాయకుడు తెడ్డు పోశెట్టి మాట్లాడుతూ కాంగ్రెస్ చెబుతున్న మోస పూరిత హామీలకు మోస పోవద్దని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణను అన్ని విధాలా అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ అభ్యర్థి షకీల్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో యువజన సంఘం మండల అధ్యక్షుడు మంత్రి సాయికుమార్‌గౌడ్, డాంగే శ్రీకాంత్( బబ్బులు), తెడ్డు కిరణ్, దేవరాజ్, జనార్దన్, సాయికుమార్, విఠల్, యువకులు పాల్గొన్నారు.



ఎడపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న కర్ణాటక వాసులు



నవీపేటలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న యువకులు



సాలూర మండలం తగ్గెల్లిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



బోధన్ మండలం ఊట్‌పల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# 'షకీల్ గెలుపును ఎవరూ ఆపలేరు'



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు బుద్దె రాజేశ్వర్

బోధన్, నవంబర్ 28: ప్రజల మద్దతు కోల్పోయిన కాంగ్రెస్ నాయకులు రకరకాల కుయుక్తులకు పాల్పడుతున్నారని, బీఆర్ఎస్ అభ్యర్థి మహ్మద్ షకీల్ గెలుపును ఏ శక్తులూ అడ్డుకోలేవని బీఆర్ఎస్ బోధన్ నియోజకవర్గ నాయకుడు బుద్దె రాజేశ్వర్ అన్నారు. ఎన్నికల ప్రచారం ముగింపు సందర్భంగా మంగళవారం సాలూర మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అభ్యర్థి సుదర్శన్‌రెడ్డి ఐదేండ్లు నియోజకవర్గ ప్రజలకు కనిపించకుండా పోయాడని, ఎన్నికలు రాగానే ఆయనకు ప్రజలు గుర్తుకు వచ్చారని మండిపడ్డారు. బోధన్‌లో ఎమ్మెల్యే షకీల్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని అన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు ఇల్తెపు గంగారాం, గాండ్ల పెద్ద రాజేశ్వర్, గంటె లక్ష్మణ్, ఖాదర్, పిట్టల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# బోధన్‌లో ఈదురుగాలులతో కూడిన వర్షం

బోధన్, నవంబర్ 28: బోధన్ పట్టణంలో మంగళవారం సాయంత్రం ఒక్కసారిగా ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. సుమారు అరగంటపాటు గాలులు వీయడంతో పట్టణంలో సాధారణ జనజీవితం స్తంభించిపోయింది. కరెంట్ సరఫరా నిలిచిపోయింది. బోధన్ మండలం, ఎడపల్లి, కోటగిరి మండలాల్లోనూ ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది.